అమ్మ సంబరం.. తాకింది అంబరం


శిఖర హారతిని భక్తులకు చూపుతున్న మంత్రి రోజా

నగరిలో నేత్రప్రదాయని శ్రీదేశమ్మ ఆలయ మహా కుంభాభిషేక వేడుకలు ఆదివారం అంబరాన్నంటాయి. భక్తుల పోటెత్తడంతో ఆలయ రహదారులు కిక్కిరిశాయి. కుంభాభిషేక సమయంలో తమపై కలశ జలాలు పడాలని ఉదయం నుంచి ఆలయ శిఖర గోపురం చుట్టూ భక్తులు చేరిపోయారు. రోడ్డుపై కూడా బారులు తీరారు. అభిషేక జలాన్ని చల్లుకుని భక్తులు పరవశించారు. అమ్మవారి అభిషేకం కోసం ఊరేగింపుగా తెచ్చే కలశాల కోసం మహిళలు పోటీపడ్డారు. 333 కలశాలతో శోభాయాత్రం నయనానంద కరంగా సాగింది. విఘ్నేశ్వర ఆలయం నుంచి ఊరేగింపుగా కలశజలాలను అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చారు. డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సీఐ సురేష్ భద్రతా ఏర్పాటు చేపట్టారు. అంచనాలకు మించి భక్తులు విచ్చేయడంతో నియంత్రణ కష్టతరంగా మారింది. ఆలయ చైర్మన్ వేణుబాబు, ఈవో రామచంద్రయ్య భక్తుల రాకను ముందే ఊహించి తగిన ఏర్పాట్లు చేశారు. అందరికీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఆలయంలోనే అందించారు. -నగరి


దేశమ్మ తల్లి మూల విగ్రహానికి విశేష అభిషేకం


పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, దేవదాయశాఖ మంత్రి సత్యనారాయణ


శోభాయాత్రలో సాంస్కృతిక ప్రదర్శనలు




పాల్గొన్న అశేష భక్తజనం

క్లుప్తంగా

14న వైఎస్సార్ విగ్రహావిష్కరణ


ప్రారంభోత్సవానికి సిద్ధంగా వైఎస్సార్ విగ్రహం

గంగాధర నెల్లూరు: ఎంపీడీవో కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహాన్ని ఈ నెల 14న ఆవిష్కరించనున్నట్టు వైస్ ఎంపీపీ హరిబాబు తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎంసీ విజయానంద రెడ్డి పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ


నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం: మండలంలో నెలవాయు గ్రామానికి చెందిన సుబ్రమణ్యం నాయుడు, వెదురుకుప్పం మండలం తిరుమలయ్యపల్లికి చెందిన బుజ్జమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం అందుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆయా గ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ మణి, మాజీ కన్వీనర్ అనంతరెడ్డి, స్థానిక సర్పంచ్ కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హేమసుందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



బంగారుపాళెం: క్రమ శిక్షణతో కూడిన జీవన విధానమే సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమని పలమనేరు పిరమిడ్ మాస్టర్ బాలాజి అన్నారు. ఆదివారం బంగారుపాళెంలో పలమనేరు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ, కుప్పాలపల్లె ధ్యాన ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో ధ్యానంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్, బాలుర, బాలికల హాస్టల్ విద్యా ర్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. అనంతరం శాఖాహార నియమాలు, ధ్యానం ఎ లా చేయాలనే కరపత్రాలను పంపిణీ చేశారు. సీఐ నాగరాజరావు, ఎస్ఐ మల్లికార్జున్, పిరమి డ్‌మాస్టర్లునాగరాజు, రోహిణిలక్ష్మి పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం


విరాళాన్ని అందజేస్తున్న దాతలు

కాణిపాకం(యాదమరి): కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళాన్ని పూతలపట్టు మండలం గొడుగుచింతకు చెందిన శివప్రసాద్ రెడ్డి కుటుంబసభ్యులు ఆలయ అధికారులకు అందజేశారు. ఆదివారం ఉదయం దాత కుటుంబసభ్యులు స్వామివారి దర్శనార్థం విచ్చేసి ఆలయ అధికారులకు విరాళం అందించారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ విగ్నేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి


అవగాహన కల్పిస్తున్న సీఐ

తవణంపల్లె: గ్రామీణులు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని చిత్తూరు రూరల్ సీఐ రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి ఎగువ మత్యంలోని ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ పల్లెల్లో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని వాటికి మోసపోకుండా జాగ్రత్తగా మెలగాలని సూచించారు. ఎన్నికల దృష్ట్యా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ఏఎస్ఐ రాజేంద్ర పాల్గొన్నారు.

యువతకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం


షాపును ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

కార్వేటినగరం: యువతీ, యువకులకు జీవనోపాధి కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి తెలిపారు. ఆయన ఆదివారం కొల్లాగుంట చెక్‌పోస్టు వద్ద వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దుకాణాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువతకు జీవనోపాధి కల్పించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగులకు రాయితీపై రుణం అందించి వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తామన్నారు. అనంతరం ఆయనను గోపిశెట్టిపల్లి సర్పంచ్ మురగయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాజ్, నరేష్, ఉప సర్పంచ్ మోహన్, మాజీ సర్పంచ్ మునికృష్ణ, మణి, దేశయ్య, శోభన్‌బాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను విమర్శించే అర్హత థామస్‌కు లేదు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుమూరు(కార్వేటినగరం): ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని విమర్శించే అర్హత టీడీపీ నాయకుడు థామస్‌కు లేదని ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి మండిపడ్డారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. నీతినిజాయితీకి మారుపేరు డిప్యూటీ సీఎం నారాయణస్వామి అని ప్రజలందరికీ తెలుసన్నారు. ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. జీడీ నెల్లూరు ఎస్సీ నియోజకవర్గమని, కన్వర్టెడ్ క్రిస్టియన్‌గా ముద్ర వేసుకుని థామస్ పేరుతో చలామణి అవుతున్న నీకు ఎన్నికల్లో నిలబడే అర్హత లేదని హెచ్చరించారు. అమాయకులైన మహిళ ను మోసం చేస్తున్న నీ బాగోతాలను బయట పెడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. పార్టీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, దూది మోహన్, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అమీన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకులం పిలుస్తోంది రా..

- ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం
- ఈనెల 23 వరకు గడువు, వచ్చే నెల 10న ప్రవేశ పరీక్ష


సత్యవేడులోని డాక్టర్ అంబేడ్కర్ గురుకులం

సత్యవేడు: పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు గురుకులాలు సువర్ణావకాశం కల్పిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 2024-2025 విద్యాసంవత్సరానికి ఐదో తరగతి, జూనియర్ ఇంటర్ ఆంగ్ల మాధ్యంలో చేరేందుకు సాంఘిక సంక్షేమ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తులకు ఈనెల 23వ తేదీ తుది గడువు. వచ్చే నెల 10న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందులో ప్రవేశం దక్కితే ఇంటర్ వరకు ఉచితంగా చదువుకోవచ్చు. నీట్, ఐఐటీలకు ప్రవేశాలకు సిలబస్‌తో పాటే శిక్షణ ఉంటుంది.

గురుకులంలో ప్రత్యేకతలు ఇవే

- విద్యార్థులకు మెరుగైన విద్య, నిత్య పర్యవేక్షణ
- ప్రభుత్వ మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన భోజనం
- అన్నిసౌకర్యాలతో కూడిన వసతి గృహం
- నిబంధనలు మేరకు అమ్మఒడి పథకం
- జగనన్న విద్యాకానుక(పాఠశాల విద్యార్థులకు)
- నాలుగు జతల యూనిఫాం,
- కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిషు శిక్షణ
- నిబంధనలకు లోబడి అన్న ప్రభుత్వ పథకాల వర్తింపు
- వ్యక్తిత్వ వికాసం, కేరీర్ గైడెన్స్‌లో శిక్షణ
- అటల్ టింకరింగ్ ద్వారా ఆధునిక సాంకేతిన అంశాల్లో శిక్షణ
- ఎంసెట్, నీట్ ఐఐటీఓ సీటు సాధించేలా శిక్షణ
- యోగా, కరాటేలో శిక్షణ, ఇంటర్ అనంతరం ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ.

మార్చి 10న ప్రవేశ పరీక్ష

సత్యవేడులోని డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో చేరే విద్యార్థులకు మార్చి 10వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, జూనియర్ కళాశాలలో ఇంటర్ చేరే విద్యార్థులకు మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 4 గంటల వకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

దరఖాస్తుల విధానం

https://apgpcet.apcfss.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ఐదో తరగతిలో చేరే పాఠశాల, కళాశాల వివరాలు నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో నమోదు చేశాక పాఠశాలలు/కళాశాలల మార్పు కుదరదు. ప్రవేశ పరీక్షల్లో వచ్చే మార్కుల ఆధారంగా ఎంపిక ప్రక్రియ, సీట్లు కేటాయింపు ఉంటుంది. వివరాలకు 9441332005 నంబర్‌లో సంప్రదించవచ్చు.

ఐదో తరగతికి అర్హతలివే:

- ఎస్సీ బాలికలు 01-09-2011 నుంచి 31-08-2015 మధ్య, మిగిలిన వారు 01-09-2013 నుంచి 31-08- 2015 మధ్య జన్మించి ఉండాలి.
- 2022-23లో నాలుగో తరగతిని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పూర్తి చేసి ఉండాలి
- తల్లి దండ్రుల వార్షిక ఆదాయం 2023-24 నాటికి రూ.లక్ష మించి ఉండకూడదు.

సీట్ల వివరాలు

ఎంపీసీ, బైపీసీ-80
ఎస్సీలకు 70, బీసీలకు 04, ఎస్టీలకు 05, ఓసీ-ఒక సీట్లు

పేద పిల్లలకు వరం



గురుకులాల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఐదో తరగతిలో చేరితే ఇంటర్ వరక చదువు, వసతి అవసరమైన సదుపాయాలు ఉచితంగా ఉంటాయి. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఉంటుంది. ఉత్తమమైన కోర్సులో చేరేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. ఇది పేద పిల్లలకు వరమని చెప్పవచ్చు

-కే. ప్రసూన, ప్రిన్సిపల్, గురుకుల బాలికల కళాశాల సత్యవేడు

సొంతింటిపై సర్వహక్కులు

- ఇళ్ల పట్టాలిచ్చారు
- రిజిస్ట్రేషన్ చేసి హక్కు కల్పిస్తున్నారు
- జగనన్నతోనే మా పయనమంటున్న మహిళలు


జగనన్న కాలనీలో పూర్తయిన ఇళ్లు


ఇంటి స్థలాలను రిజిస్టేషన్ చేస్తున్న సచివాలయ సిబ్బంది

కార్వేటినగరం: ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని పక్కా గృహాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా అద్దె ఇళ్లలో మగ్గుతున్న తమకు స్థలాలు ఇచ్చి గూడు కల్పించిందని చెబుతున్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి హక్కు కల్పిస్తున్నారని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొంటున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇంటి స్థలం, పక్కా ఇల్లు, పెన్షన్ కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రతి పనికీ ముడుపులు చెల్లించుకోవాల్సిందే. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక వలంటీర్లు ఇళ్ల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. అర్హతను బట్టి ప్రభుత్వ పథకాలను అందేలా చర్యలు తీసుకుంటున్నారు. నేను ఉన్నాను, నేను విన్నాను అని సుపరిపాలన అందిస్తున్న జగనన్న రుణం తీర్చుకోలేమని, ఊపిరి ఉన్నంత వరకూ జగనన్నతోనే పయనిస్తామని పేర్కొంటున్నారు.

నమ్మలేక పోతున్నా



నా పేరు శ్రీనివాస రాజు. నేను క్షత్రియ కులానికి చెందిన వాడను. దీంతో మాకు ప్రభుత్వ పథకాలు అందేవి కాదు. అద్దె ఇంట్లో ఉంటూ ఇబ్బందులు పడ్డాను. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. స్థలం మంజూరుచేశారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేసి హక్కు పత్రం అందజేశారు. నమ్మలేక పోతున్నా. మనసున్న మా రాజు జగనన్నకు రుణపడి ఉంటాను.- ఎస్.శ్రీనివాసులు రాజు, పద్మసరస్సు, కార్వేటినగరం

తోబుట్టువుగా ఆదుకున్నారు



ఒకే కడుపులో పుట్టిన అన్నదమ్ములు కూడా నేడు సహాయం అంటే దూరమవుతున్నారు. సీఎం జగనన్న తోబుట్టువుగా కష్టాల నుంచి ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఇళ్లు లేని మాలాంటి వారికి స్థలం ఇచ్చి ఇప్పుడు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నారు. మాలాంటి పేదలకు అండగా నిలుస్తున్న జగనన్నకు రుణపడి ఉంటాం. ప్రాణం ఉన్నంత వరకు ఆయన వెంటే నడుస్తాం. – ఆర్‌బీ.రజిని, పద్మసరస్సు లేఅవుట్, కార్వేటినగరం

మా కుటుంబానికి పెద్ద దిక్కు



ఆర్థికంగా వెనుకబడిన మా లాంటి వారికి సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా ఇంటి స్థలాలు కూడా ఇచ్చారు. పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చి జగనన్న నన్ను ఆడపడుచుగా గుర్తించి పెద్ద దిక్కై నిలిచారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇంటికి హక్కు కల్పించారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం. మాకు ఒక అడ్రస్సును కల్పించిన జగనన్నకు ఎప్పటికి మరచిపోము. – బీఎస్ జీవరత్నమ్మ, పద్మసరస్సు లే అవుట్, కార్వేటినగరం

శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు


పుష్పపల్లకిపై ఊరేగుతున్న స్వామివారు

వెదురుకుప్పం: మండలంలోని పాతగుంటలో ఉన్న రాధారుక్మిణి సమేత శ్రీకృష్ణ ఆలయంలో రెండు రోజులుగా జరుగుతున్న వార్షికోత్సవ పూజలు ఆదివారం ముగిశాయి. స్థానిక సర్పంచ్ భువనేశ్వరి మాట్లాడుతూ ఆలయం నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హోమం, గణపతి పూజలు, అభిషేకం చేసినట్టు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హరికథా కాలక్షేపం ఏర్పాటుచేశారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని విశేషంగా అలకంరించి పుష్ప పల్లకిపై కొలువుదీర్చి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యతీశ్వరరెడ్డి, బొజ్జారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలపేటలో ఉబ్బ దేవర్లు


వీరభద్రస్వామికి మొక్కుతున్న రజక వృత్తిదారులు

పెద్దపంజాణి: రజక కులస్తులు ప్రతి ఏటా నిర్వహించే ఉబ్బ దేవర్లను ఆదివారం రాయలపేటలో ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. కార్యక్రమంలో పాపన్న, హేమచంద్ర, చంగప్ప, పెద్దరెడ్డెప్ప, చిన్నరెడ్డెప్ప, శీనా, మునిరాజ, చెంగల్వ, నాగరాజ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆత్మార్పణ దినోత్సవం


అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని బహదూరుపేటలో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆత్మార్పణ దినోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ముందుగా ఆలయంలో అమ్మవారికి పలు అభిషేక పూజలు నిర్వహించి సుందరంగా అలంకరించారు. అగ్నిగుండం ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్య భక్తులు పెద్దసంఖ్యలో అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.